Registered No. HSE/49. [Price: Rs. 0.90 Paise]

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 11 ] HYDERABAD, SATURDAY, DECEMBER 20, 2014.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th December 2014.

### L. A. BILL NO. 11 OF 2014.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EDUCATION ACT, 1982.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-fifth year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Education (Amendment) Act, 2014. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 2nd June, 2014.

Amendment of Section 78-A, Act No. I of 1982.

2. In the Andhra Pradesh Education Act, 1982, in Chapter XIII, in Section 78-A.-

(1) for Sub-section (1) and the proviso thereunder, the following shall be substituted, namely :-

" (1) Every teacher or member of the non-teaching staff employed in any aided private educational institution, shall retire from service on the afternoon of the last day of the month in which he attains the age of sixty years :

Provided that every teacher or member of the non-teaching staff employed in any aided private educational institution, who retired from service on attaining the age of fifty eight years on and from 2nd June, 2014 to the date of publication of the Andhra Pradesh Education (Amendment) Act, 2014, shall be re-inducted into the service / post as such with effect from the date of publication of the said Act :

Provided further that the said interregnum period from the 2nd June, 2014 to the date of the publication of the Andhra Pradesh Education (Amendment) Act, 2014 shall be treated in such manner as may be prescribed.

(2) in the Explanation thereunder, for the words "fifty eight years or sixty years, as the case may be", the words "sixty years" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

Section 78A of the Andhra Pradesh Education Act, 1982 governs the age of superannuation of the teaching and non-teaching employees of the aided private educational institutions.

The age of superannuation of Government servants has been raised from fifty eight years to sixty years under the Andhra Pradesh Public Employment [Regulation of Age of Superannuation) Act, 1984 through the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Act, 2014 (Act No. 4 of 2014) with effect from 2-6-2014.

Consequent on the raising of the age of superannuation of the Government servants, it has been decided to raise the age of Superannuartion of the teaching and non-teaching employees of the aided private educational institutions by amending the provisions of section 78-A of the Andhra Pradesh Education Act, 1982 suitably with retrospective effect i.e., from 2-6-2014.

It is also decided to re-induct such teaching and non-teaching employees, who retired from service with effect on and from 2nd June, 2014 to the date of the publication of the Andhra Pradesh Education (Amendment) Act, 2014 and to incorporate a specific proviso to empower the Government to make rules further treating the interregnum period from the 2nd June, 2014 to the date of publication of the said amendment Act, 2014.

This Bill seeks to give effect to the above decisions.

**GANTA SRINIVASA RAO,**
Minister for HRD (Primary Education,
Secondary Education,
Higher & Technical Education)

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Second proviso to Sub-section (1) of Section 78 A [clause (2)] of the Bill authorizes the Government to make rules in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act. All such rules so made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**GANTA SRINIVASA RAO,**
Minister for HRD (Primary Education,
Secondary Education,
Higher & Technical Education)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Education (Amendment) Bill, 2014, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GANTA SRINIVASA RAO,**
Minister for HRD (Primary Education,
Secondary Education,
Higher & Technical Education)

**K. SATYNARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 డిశంబరు 20వ తేదీన ప్రవేశపెట్టబడినది

## 2014లోని 11వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2014, జూన్ 2వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

78-ఏ పరిచ్ఛేదము నకు సవరణ. 1982లోని 1వ చట్టము

2. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982లోని, అధ్యాయము-XIII యొక్క 78-ఏ పరిచ్ఛేదములో, -

(1) ఉప-పరిచ్ఛేదము (1) మరియు దానిక్రింది వినాయింపుకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :-

"(1) ఏవేని ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలలో నియమించబడిన ప్రతి ఉపాధ్యాయుడు లేదా బోధనేతర సిబ్బంది సభ్యుడు, తాను అరవై సంవత్సరముల వయస్సు పూర్తి చేసిన మాసములో చివరిరోజు సాయంత్రం ఉద్యోగము నుండి పదవీ విరమణ చేయవలెను :

అయితే, 2014, జూన్ 2వ తేదీన మరియు అప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2014 ప్రచురణ తేదీ వరకు యాభై ఎనిమిది సంవత్సరముల వయస్సు పూర్తి చేసి ఉద్యోగము నుండి పదవీ విరమణ చేసిన, ఏదేని ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలో నియమించబడివున్న ప్రతి ఉపాధ్యాయుడు లేదా బోధనేతర సిబ్బంది సభ్యుడు, సదరు చట్టములో ఆ విధముగా ప్రచురించిన తేదీ నుండి ఉద్యోగము/పదవిలోకి తిరిగి తీసుకొన బడవలెను :

అంతేకాక, 2014, జూన్ 2వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2014 ప్రచురణ తేదీ వరకు గల మధ్య కాలావధిని విహితపరచబడునట్టి రీతిలో పరిగణించదమవుతుంది.

(2) అందుగల వివరణలో, "యాభై ఎనిమిది సంవత్సరములు లేదా సందర్భాను సారముగా అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

**గంటా శ్రీనివాసరావు,**

మానవ వనరుల అభివృద్ధి (ప్రాథమిక విద్య,

సెకండరీ విద్య, ఉన్నత మరియు సాంకేతిక విద్య)

శాఖమంత్రి.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982లోని 78-ఏ పరిచ్ఛేదము, ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థల బోధన మరియు బోధనేతర ఉద్యోగుల యొక్క పదవీ విరమణ వయస్సును నిబంధిస్తున్నది.

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 2-6-2014 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2014 (2014లోని 4వ చట్టము) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరనుణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 క్రింద యాభై ఎనిమిది సంవత్సరముల నుండి అరవై సంవత్సరముల వయస్సుకు పెంచడమయింది.

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచిన పర్యవసానంగా, గతకాలిక ప్రభావంతో అనగా 2-6-2014 నుండి అమలులోనికి వచ్చేటట్టు వర్తింపుజేస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982లోని 78-ఏ పరిచ్ఛేదపు నిబంధనలను తగు విధంగా సవరించడం ద్వారా ఎయిడెడ్ ప్రైవేట్ విద్యా సంస్థల బోధన మరియు బోధనేతర ఉద్యోగుల యొక్క పదవీ విరమణ వయస్సును పెంచాలని నిర్ణయించడమయింది.

అంతేకాకుండా, 2014, జూన్ 2వ తేదీన మరియు అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2014 ప్రచురణ తేదీ వరకు ఉద్యోగం నుండి పదవీ విరమణ చేసినట్టి బోధన మరియు బోధనేతర ఉద్యోగులను తిరిగి తీసుకొనవలయునని నిర్ణయించడమైనది. మరియు 2014, జూన్ 2వ తేదీ నుండి సదరు సవరణ చట్టము, 2014 ప్రచురణ తేదీ మధ్య కాలావధిని పరిగణనలోకి తీసుకునే నిమిత్తము ఇంకనూ నియమములు చేయుటకై ప్రభుత్వమునకు అధికారమిచ్చేందుకు ఒక నిర్దిష్ట వినాయింపును పొందుపరచవలెనని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

గంటా శ్రీనివాసరావు,

మానవ వనరుల అభివృద్ధి (ప్రాధమిక విద్య,

సెకండరీ విద్య, ఉన్నత మరియు సాంకేతిక విద్య)

శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

బిల్లులోని 78-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (2)కి గల రెండవ వినాయింపులో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి నియమములు చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు చేసినట్టి అన్ని నియమములు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయములకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసన మండలి ఉభయసదనముల సమక్షమునందు ఉంచవలెను. అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడి వుండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు, సాధారణమైనవి మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**గంటా శ్రీనివాసరావు,**
మానవ వనరుల అభివృద్ధి (ప్రాథమిక విద్య,
సెకండరీ విద్య, ఉన్నత మరియు సాంకేతిక విద్య)
శాఖమంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**గంటా శ్రీనివాసరావు,**
మానవ వనరుల అభివృద్ధి (ప్రాథమిక విద్య,
సెకండరీ విద్య, ఉన్నత మరియు సాంకేతిక విద్య)
శాఖమంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
HYDERABAD.